# శ్రీ సుబ్రహ్మణ్య గీతము



రచయిత


కవిసార్వభౌమ, స్వరాజ్యకవి

**శ్రీ వడ్డాది సీతారామాంజనేయకవి. తణుకు**

పరిచారకుడు

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి ప్రియశిష్యుడు,

హిందూధర్మ పరిచారక, ఉభయభాషా ప్రవీణ

**లింగాల సూర్యనారాయణ**



ప్రకాశకులు

**మునుకుట్ల వెంకట రామకృష్ణయ్య**

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయితీరాజ్,

విజయనగరం


అన్నిహక్కులు రచయితవి మూల్యము :- నిశ్చలభక్తి

# శ్రీ సుబ్రహ్మణ్య గీతము



: ర చ యి త :

కవిసార్వభౌమ, స్వరాజ్యకవి

**శ్రీ వడ్డాది సీతారామాంజనేయకవి.**

తణుకు

: ప్ర చా ర కు డు :

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి ప్రియశిష్యుడు,

హిందూధర్మ ప్రచారక, ఉభయభాషా ప్రవీణ

**లింగాల సూర్యనారాయణ**

: ప్ర కా శ కు లు :

**మునుకుట్ల వెంకట రామకృష్ణయ్య**

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయితీరాజ్,

విజయనగరం

అన్ని హక్కులు రచయితవి మూల్యము :- నిశ్చలభక్తి

Scanned with CamScanner

# శ్రీ శ్రీ శ్రీ
# బాపనాంబా సుబ్రహ్మణ్య మహర్షి దంపతులు



| : జననము : | : నిర్యాణము : |
| --- | --- |
| 26–5–1860 | 22–3–1949 |
| పామర్రు | మహేంద్రవాడ |
| తూ.గో. జిల్లా | తూ.గో. జిల్లా |
| కణ్వానదీతీరము | తుల్య భాగానదీతీరము |

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి మానవరూపము దాల్చిన ఉపనిషత్సారము. తమ నామాంకమున పరాశక్తిని చూపి మూడవ నేత్రమును చూపిన శ్రీ శంకరావతారులగు శ్రీశ్రీశ్రీ విశ్వనాధావధూత స్వాములవారి ప్రియశిష్యులు, అయిదవయేటనే శ్రీరామచంద్రునితో సహచరులై తమ శిష్యులకుగూడ అట్టి భగవత్సాక్షాత్కారములు కలిగించిన గృహస్థ కల్పతరువు. శ్రీవారి జీవితమే ఒక యాధ్యాత్మిక సాగరము. అందులో కొన్ని భగవల్లీలలు



Scanned with CamScanner

మాత్రమే యిందు ప్రకటింపబడినవి. శ్రీవారు గృహస్థులై వశిష్ఠ జనక, యాజ్ఞ్య వల్క్యాది మహర్షి సత్తముల యుత్తమ గార్హస్థ్య ధర్మమునవలంబించియుండిరి. జ్ఞానముచే పండిన శిరము, ఉన్నతమైన కపోలము, విశాలమైన చెక్కిళ్లు, ఆజాను బాహువులు బ్రహ్మతేజముతో మెరయు నేత్రములు, చేత తులసిమాల సర్వ కాల సర్వావస్థలయందును తపోనిష్ఠ, మచ్చునకైన కలికాల వర్తనకానరాదు. దేవతలతో నిత్యసంబంధముకల్గి తన్ను నమ్మి సేవించిన భక్తులకు అట్టి సంబంధము కలుగచేసి తరింపచేసిన గురు పుంగవులు శ్రీ సుబ్రమణ్యమహర్షివర్యులు.

★ ★

## -: శ్రీ సద్గురు పరంపరాస్తుతి :-

శ్లో॥ అగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసాం !
కురుఘంటా రవంతత్ర దేవతాహ్వాన లాంఛనం !

శ్లో॥ అపసర్పంతుతే భూతాయే భూతా భూమి సంస్థితాః
యేభూతావిఘ్న కర్తారస్తే గచ్ఛంతు శివాజ్ఞయా !

,,॥ 1. అవ్యక్తబ్రహ్మ రూపాయ నిర్గుణాయ నమో నమః
2. చతుర్ముఖ స్వరూపాయ గురుదేవాయతే నమః
3. మరీచిబ్రహ్మ రూపాయ 4. కశ్యపబ్రహ్మ రూపిణే
5. సూర్యదేవ స్వరూపాయ గురుదేవాయతే నమః
6. యాజ్ఞ్యవల్క్య స్వరూపాయ 7. జనకాయ నమో నమః
8. శుకయోగీంధ్ర రూపాయ గురుదేవాయతే నమః
9. సాందీపగురు రూపాయ 10. శ్రీకృష్ణస్వామి రూపిణే



Scanned with CamScanner

11. శ్రీ ధరస్వామిరూపాయ గురుదేవాయతే నమః
12. శ్రీ వేమన స్వరూపాయ. 13. తిరువేంగళ రూపిణే.
14. శ్రీ చెన్నగురు రూపాయ గురుదేవాయతే నమః
15 శ్రీ భీమ గురుదేవాయ. 16.అప్పయ్యదీక్షిత రూపిణే.
17. శ్రీ మత్పరశురామాఖ్య నృసింహ స్వామినే నమః
18. శ్రీ మత్సుందర రామాఖ్య సద్గురు స్వామినే నమః
19. సీతారామస్వామిరూప గురుదేహయతే నమః
శ్లో॥ 20. శ్రీ మతే శివరామాఖ్య దీక్షితాయచ. 21. పాపయ
విశ్వనాథా వధూతాయ గురుదేవాయతే నమః

,, 22. స్వేచ్ఛానందాయ పూజ్యాయ శంకరస్వామి రూపిణే
సుబ్రహ్మణ్యాభిధానాయ గురుదేవాయతే నమః
,, అవ్యక్త దేశికారంభాం శ్రీకృష్ణ గురుమధ్యమామ్
అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరామ్.
ఓం నమో భగవతే సుబ్రహ్మణ్య మహాదేవాయ.

శ్రీరస్తు

ఓం నమః కామేశ్వర్యై

కవిసార్వభౌమ, స్వరాజ్యకవి శ్రీ వడ్డాది సీతారామాంజనేయకవి
గాడేపల్లివారి వీధి, ( తణుకు ) – ప.గో.జిల్లా వారిచే
9–7–1973 తేదిని రచింపబడిన

## శ్రీ సుబ్రహ్మణ్య గీతము

1 గీ॥ వందనములు సీతారామ భక్తవర్య !
వందనము లాంజనేయ ప్రభావధుర్య !
వందనములు చిదానంద భరిత హృదయ !
వందనములు సుబ్రహ్మణ్య ! వందనములు !



Scanned with CamScanner

2 గీ॥ నీమహత్త్వమ్ము నెవరు వర్ణింపఁగలరు ?
నీదు లీలల నెవరు కనిపెట్టఁ గలరు ?
నీదుబోధల నెవరు ఖండింపఁ గలరు
శ్రిత శరణ్య ! సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !

3 గీ॥ ఉపనిషత్సార మే నీదు సూక్తులెల్ల !
నహహ ! నీయుపదేశమ్ము లమృతవృష్టి !
పావనంబగు నీమది పాలవెల్లి
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ఋషివరేణ్య !

4 గీ॥ నీదు నిలువెల్ల రాముని నిండుప్రేమ !
నీమనస్సీమ సీతమ్మ నిలుచుధామ !
మాంజనేయుండు బళిర ? నీయాటకాఁడు !
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !

5 గీ॥ నీవు తత్త్వామృతాబ్ధివి నిశ్చయముఁగ
వాహినీ రూప మొంది తాపత్రయాగ్ని
శిఖలఁ జల్లార్చు నీబోధ శిష్యులలర
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య! ఋషివరేణ్య !

6 గీ॥ అమల భారత సంప్రదాయ ప్రశస్తి
విశదయోగ ప్రభావమ్ము విస్తరిల్లఁ
జూపి యాంధ్రత్వమును గావనోపినావు
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య! ఋషివరేణ్య !



Scanned with CamScanner

7 గీ॥ మందు వేసవిన్ బయనించుచుండ నీకుఁ
గలిగె నాఁకలి త్రోవలోఁ గాఁకి దొండ
పండ్లు కోసి రామునకు సర్పణమొనర్ప
సగము తిని తనయుఁడె రామచంద్రుఁడౌర !
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !

8 గీ॥ మసకపల్లి గోదావరిన్ మజ్జనమ్ము
సేయ మీదంపతులను గౌతేయమొకటి
యనుసరించి మీరిడ్డ భోజనముఁ దిని, య
దృశ్యమయ్యె రాముఁడె యట్లదృశ్యమయ్యె
శ్రిత శరణ్య ! సుబ్రహ్మణ ! ఋషి వరేణ్య !

9 గీ॥ ప్రతిదినమ్మును నీవు ప్రభాతవేళ
బోవసైదేండ్ల నాఁడె గోదావరికిని
మల్లవరపు రేవునకును విల్లుఁబట్టి
రాముఁడను గమింపడె నిన్ను రక్షకుడుగ
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !

10 గీ। సూర్యమండలమున నుండి చోద్యముగను
పలుకు వినఁబడె నీగురుత్వ ప్రశస్తి
వినుతి సేయుచు మండపేటను గలట్టి
కాల్వలో నీవు మునిగెడు కాలమందు !
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ఋషివరేణ్య !



Scanned with CamScanner

11 గీ। రాజరాజేశ్వరీ మహాతేజమొంది
దర్శనము నిచ్చి నీవు మోదమున శిష్య
లలర గురుపీఠమందుఁబ్రత్యక్షమగుచు
నెంతకరుణయో శిష్యులయందు నీకు !
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య! ఋషివరేణ్య !

12 గీ। అహహ ! కోదండరామ సప్తాహయజ్ఞ
మీవల మహేంద్రవాడలో నెల్లరఁబురి
కొల్పిచేయవె రాముఁననల్ప కృపను
గల్పచోదిత గతి నిరాఘాటముగను ?
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !

13 గీ। శ్రీ నృసింహ కృతిన్గొని శిష్యతతికి
దర్శనము నిడి వారలఁ దనిపితీవు !
పుడమిని ప్రసన్న రామ చంద్రుడవుగాదె ?
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య! ఋషివరేణ్య !

14 గీ। భక్తుని బ్రోవనాకాశ పథమందు
వేడ్కతోడ వేగాయమ్మపేట వచ్చి
వేగమేల్కొల్పి మంత్రముల్ వినిచిచనవె ?
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !

15 గీ। భక్తుడు పరీక్షలో నెగ్గి స్వర్ణపతాక
మొందునట్లు పత్రము వ్రాసియుంటివీవె
కనఁబడక యుండి; విస్మయకరముఁగాదె ?
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !!

16 గీ। ముక్తిసుందరి సీతమ్మ మూర్తి తోడఁ
ధ్వత్సమక్షమ్ము నందు నృత్యము చేసి
చొక్కఁజేసిన రామదాసుడవు నీవు !
శ్రితశరణ్య ? సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !

17 గీ। జయము భక్తవత్సల ! నీకు జయము జయము
జయము రామదాసా ! నీకు జయము జయము
జయము సద్గురూత్తమ ! నీకు జయము జయము !
జయము నీకు సుబ్రహ్మణ్య ! జయము జయము !

18 గీ। మంగళము గురుదేవ ! సన్మంగళంబు !
మంగళము సుగుణాఢ్య ! సన్మంగళంబు !
మంగళము సాధుమూర్తి ! సన్మంగళంబు !
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !

19 గీ॥ ప్రీతితోడ సుబ్రహ్మణ్య గీతమిట్లు
త్వత్కృపా వాప్తిఁ బత్కృతిఁ దనివితీరఁ
బ్రతి దినమ్మును బఠియించు వారి కొనగు
అఖిల శుభములు రాజర్షి నిశ్చయముగ ॥

20 గీ। రక్తితో గీతములను శ్రీరామ పాద
పీఠ సన్నిధియందు నర్పించనాఁడ
ప్రియముఁజూపి సుబ్రహ్మణ్య ఋషివరుండు
నన్నుఁ గృపతో మనుచునన్న నమ్మకమున ॥

21 గీ॥ ఆత్మ సీతయు, రాముడు, నాంజనేయుఁ
డలరఁ గవి సార్వభౌముఁడ నగుచు భక్తి
నర్పణ మొనర్తు నీయుపాయనముఁ గొనుము,
శ్రితశరణ్య ! సుబ్రహ్మణ్య ! ఋషివరేణ్య !

సర్వేజనాస్సుఖినోభవంతు



Scanned with CamScanner

పరిచారకుడు :- శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి ప్రియ శిష్యుడు
హిందూధర్మ పరిచారక, ఉభయ భాషా ప్రవీణ

**లింగాల సూర్యనారాయణ**

ప్లీడరువారి వీధి - పోష్టు : పెద్దాపురం
(వయా) సామర్లకోట, తూ. గో. జిల్లా-533 437
కావలసినవారు ఈ ఎడ్రసుకు వ్రాసిన ఈ గీతము
ఉచితముగా పంపుదుము.



అంబేడ్కర్ పవర్ ప్రెస్, ఉడా కాంప్లెక్సు, షాపు నెం. 19
ఆర్. టి. సి. కాంప్లెక్సు ఎదురుగా విజయనగరం-3

Scanned with CamScanner